


*"World Tibet Day has opened many hearts to fundamental rights of the Tibetan people to preserve our culture and to practice our religion freely. The event had greatly raised public awareness to the present threat to the very existence of the Tibetan people." --- His Holiness the XIV Dalai Lama*

టిబెట్ ప్రపంచ దినోత్సవ వేడుకలు

హైద్రాబాద్ నగరంలో జులై 6 న, టిబెట్ మద్దతుదారులు "ప్రపంచ టిబెట్ దినోత్సవ" వేడుకలు నిర్వహిస్తున్నారు. టిబెట్ (ఆధ్యాత్మిక) పవిత్ర గురువు అయిన 14 వ దలైలామా గారి 81 వ జన్మదినం సంధర్బంగా ఈ వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించుటకు టిబెటియనులు నిశ్చయించినారు.

ప్రపంచ టిబెట్ దినోత్సవ వేడుకల ముఖ్య సంస్ధాపకులైన ఫ్రెండ్స్ ఆఫ్ టిబెట్ అనే సంస్ధ ఈ సంవత్సరము 40 దేశాలకంటే ఎక్కువ దేశాలు ఈ వేడుకలలో పా ల్గొంటారని ఆశిస్తున్నారు. ఈ సంస్ధతో కలసి డైరా సెంటర్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్ మరియు టిబెట్ స్టూడెంట్స్ ఆఫ్ హైద్రాబాద్ కొన్ని సెంటర్ ఫర్ ఆర్ట్ అండ్ కల్చర్,100ఎ, బంజారా పెటల్స్, రోడ్డు నంబరు 5, బంజారాహిల్స్, హైద్రాబాద్ లో నిర్వహిస్తున్నారు.

**కుందున్ చిత్ర ప్రదర్శన**: మొట్టమొదట అంతర్జాతీయంగా ఖ్యాతి పొందిన మార్టిన్ స్కార్సెస్ గారు రూపొందించిన కుందున్ చిత్రాన్ని చూపిస్తారు ఈ చిత్రములో 14 వ దలైలామాగా పేరు గావించిన టెన్ జన్ గైట్సో గారి జీవిత చరిత్ర గురించి ఉంటుంది ఈ చిత్రంలో దలైలామా గారి బాల్యదశ నుండి చైనీస్ రెడ్ ఆర్మీ 1959 న టిబెట్‌ను ఆక్రమించుకొని దలైలామా గారిని బలవంతంగా ధర్మశాలకు పంపించే వరకు ఉంటుంది. ఈ చిత్రములో ముఖ్యంగా దలైలామా గారు ఒక సామాన్య బాలుడి స్ధాయి నుండి ప్రపంచ నాయకుడిగా ఎదిగి బౌద్ధ మాతాన్ని ప్రపంచ స్ధాయిలో ఎలా విస్తరింపజేశారో ఉంటుంది. ఈ చిత్రానికి "ఫిలిప్ గ్లాస్" గారు ఆహ్లాదకరమైన సంగీతాన్ని అందించారు. కుందున్ అంటే సమక్షం అని అర్ధం.

**మై దలై లామా పెయింటింగ్ ప్రదర్శన యొక్క ఆవిష్కరన:**
ఈ ప్రాజెక్టు ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న ఆర్ట్ విద్యార్ధులు టిబెట్ సమస్యల గురించి సృజనాత్మకంగా తమ చిత్రలేఖనం ద్వారా చూపించవచ్చు. ఇందులో అందరూ ఉచితంగా పాల్గొనగలరు.

**టిబెట్ గురించి పధ్యాలు** : ఫ్రెండ్ ఆఫ్ టిబెట్ యొక్క కవి అయిన ఈశ్వర్ ఆనందన్ గారు టిబెట్ దేశం గురించి తన పద్యాల ద్వారా తెలుపుతారు

**టిబెట్ రుచులు** : ఈ వేడుక చివరలో టిబెట్ సంప్రదాయ వంటకాలను అందరికి వడ్డిస్తారు.

ప్రవేశము ఉచితము, ఫోన్ నెంబరు : 9400354354

ఈ మెయిల్ : **worldtibetday@friendsoftibet.org**